

## కొనకనమిట్ల మండలంలో ఫీల్డ్ అసిస్టెంట్ ల చేతి వాటం

– చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఎప్రియల్ : 09 బుధవారం సంపుటి : 29 సంచిక : 81

# పెద్ద నల్లకాల్వ రామాలయంలో కేపీ ప్రత్యేక పూజలు

– లింగోజిపల్లె లో ఎడ్ల పందేలు ప్రారంభించిన కెపి





అగ్ని న్యూస్, కంభం (ఏప్రిల్ 8):

మండలం లోని పెద్ద నల్లకాల్వ గ్రామం లోని రామాలయంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కెపి నాగార్జున రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామనామం పరమ పావనమని అన్నారు. శ్రీరాముడి కరుణా కటాక్షాలుతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో , సుఖ శాంతులతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

లింగోజిపల్లె లో బండ లాగుడు పందేలు ప్రారంభించిన కేపీకంభం మండలం, లింగోజిపల్లె గ్రామంలో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే,గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీ సీతారాముల స్వాముల వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బండ లాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక వైసీపీ నాయకులు నెమలిదిన్నె చెన్నారెడ్డి, కంభం మండల వైసీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రుణ, జీవనోపాదుల ప్రణాళిక వాస్తవ అంచనాలకు తగ్గట్లు ఉండాలి



– డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. నారాయణ

అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 8):స్వయం సహాయక సంఘాల సభ్యుల రుణ, జీవనోపాదుల ప్రణాళిక వాస్తవ అంచనాలకు తగినట్లు ఉండేలా నమోదు ప్రక్రియ చేయాలని డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరక్టర్ టి. నారాయణ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న స్వయం సహాయక సంఘాల సభ్యుల రుణ ప్రణాళిక నమోదు ప్రక్రియలో భాగంగా మద్దిపాడు, తాళ్లూరు,ముండ్లమూరు, కురిచేడు, దొనకొండ మండలంలో, మార్కాపురం లోని కొత్తపల్లిలో జరుగుతున్న నమోదు ప్రక్రియను ప్రాజెక్ట్ డైరెక్టర్ పరిశీలించారు.

2లో

## యువత వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

– జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్



అగ్ని న్యూస్,ఒంగోలు (ఏప్రిల్ 8): నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాలో ఎంపికైన వారికి జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ నియామక పత్రాలు అందజేశారు. యువత తలుచుకుంటే సాధించలేనిదంటూ ఏదీ లేదనీ, యువత తల్లిదండ్రులపై ఆధారపడకుండా ఉద్యోగాలు చేసుకొని కుటుంబానికి అండగా నిలబడాలని తెలిపారు. వృత్తి నైపుణ్యం పెంచుకుని స్వయం ఉపాధి వైపు యువతను తీసుకు వెళ్లాలన్న లక్ష్యంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన పి వి ఎన్ ఆర్ ప్రైవేట్ గ్రూప్ వారి సౌజన్యంతో మార్చి 16 న యర్రగొండపాలెంలో నిరుద్యోగ యువతకై నిర్వహించిన జాబ్‌మేళాకు హాజరై వివిధ ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైన 32 మందికి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నియామక పత్రాలు అందజేశారు. నిరుద్యోగ యువతను ఉపాధి వైపు నడిపించేందుకు ఈ జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా తిరుపతిలోని గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్ కంపెనీకి 5 మంది, వైజాగ్ లోని లింగువా ఫ్రాంకా సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ కంపెనీకి 10 మంది,హైదరాబాద్ లోని జొమాటో వేర్ హౌస్ కంపెనీకి 17 మందికి అన్ని ఉచిత సదుపాయాలతో నెలకు రూ. 15000 నుండి రూ. 20,000 కనీస వేతనంతో ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారు జీతం ఎంత వస్తుందనే అంశంపైన డిసిషన్ ఉండకూడదని, మొదట చిన్న ఉద్యోగం అని తేలికగా తీసుకోకుండా కష్టపడి పనిచేయడం అనేది ఒక అలవాటుగా మార్చుకోవడంతో పాటు ఏ ప్రాంతంలో అయిన పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఉద్యోగం రావడమే ముఖ్యం కాదని అందులో రాణించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. తమ భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత

2లో

## కొనకనమిట్ల మండలంలో ఫీల్డ్ అసిస్టెంట్ ల చేతి వాటం

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్, మార్కాపురం (ఏప్రిల్ 8): మండలంలో ఉపాధి హామీ పనులలో అవకతవకలు చోటుచేసుకుంటున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఫీల్డ్ అసిస్టెంట్లు ఖాళీ ఫోటోలతో మస్టర్లు వేసుకుంటున్నారని,పనులకు వెళ్ళేది 10 మంది అయితే మస్టర్లు వేసేది మాత్రం 50 నుండి 100 లలో వేస్తున్నారని, అదీ చాలక ఒకే ఫోటోతో 100 ల మందికి ఫీల్డ్ అసిస్టెంట్లు మస్టర్లు వేస్తున్నారు. ఉద్యోగులకు సైతం మస్టర్లు వేస్తూ, గోకులం షెడ్ల లో ఉపాధి సిబ్బంది చేతివాటం చూపిస్తున్నారు.ఒక్కొక్క గోకులం షెడ్ కి ఉపాధి సిబ్బంది రూ.20,000 డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లు మొదట్లోనే చేతివాటం చూపుతున్నారని అధికారులు సైతం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

## యువత వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

మొదటి పేజి తరువాయి

శిఖరాలకు ఎదిగి పది మందికి ఆదర్శంగా నిలవాలన్నారు. యువత తలుచుకుంటే సాధించలేనిదంటూఏది లేదని, యువతీ యువకులు తల్లిదండ్రులపై ఆధారపడకుండా ఉద్యోగాలు చేసుకొని కుటుంబానికి అండగా నిలబడాలని సూచించారు.మనకు నచ్చిన వృత్తి నైపుణ్యం ఉన్న రంగాల్లో ఉద్యోగాలు చేయడం చాలా ఉత్తమమని అన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత మిగతావన్నీ వాటంతట అవే మన దగ్గరకు వస్తాయని అభిప్రాయపడ్డారు.చదువుకున్న యువత మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీ పడాలని, సాఫ్ట్, కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్నవారికి అధిక శాలరీ ఆఫర్ చేసేందుకు ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలో యువతను సన్మార్గంలో పయనింపజేసేందుకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మున్ముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.ప్రతి ఒక్కరికీ ఉద్యోగం చేయాలనే తాపత్రయం ఉంటుంది కానీ ఏ ఉద్యోగం చేయాలని ఎవరిని నమ్మాలో తెలియక చాలామంది మోసపోతుంటారని, ఎవరైనా డబ్బులకు గవర్నమెంట్ ఉద్యోగాలు ఇస్తామని చెప్తే నమ్మవద్దని సూచించారు.ఈ  జాబ్ మేళాను విజయవంతం చేయడంలో కృషి చేసిన పోలీస్ అధికారులు, పీ వి ఎన్ ఆర్ ప్రైవేట్ గ్రూప్ సీఈఓ పి. గోపీచంద్, సిబ్బందికి జిల్లా ఎస్పీ అభినందనలు తెలియజేశారు.

పంతులు
మెన్స్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం




## రుణ, జీవనోపాదుల ప్రణాళిక  వాస్తవ అంచనాలకు తగ్గట్లు ఉండాలి

మొదటి పేజి తరువాయి

గతంలో ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ రుణాలతో పాటు  స్త్రీనిధి వంటి వాటి నుండి రుణ సదుపాయం అందజేయటం జరిగేదనీ కొంతమంది సంఘ సభ్యులకు అవసరం లేనప్పటికి రుణ సదుపాయం అందించే వారు. దీంతో ప్రభుత్వం సభ్యుల వారీగా కుటుంబ అవసరాలకు, జీవనోపాదుల ద్వారా ఆదాయాభివృద్ధికి కావల్సిన పెట్టుబడి రుణప్రణాళిక తయారు చేసుకోవటం ద్వారా అవసరమైన సమయాల్లోనే రుణాలు అందించేలా నమోదు ప్రక్రియ చేయటం జరుగుతుందని ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. నారాయణ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 45 వేల సంఘాల్లోని 4 లక్షల50 వేల మంది సభ్యుల నుండి సమాచారం సేకరించటం జరుగుతుందన్నారు. ప్రతి సభ్యురాలికి ఎప్పుడు రుణం అవసరమో, ఏ విధమైన రుణం అవసరమో నమోదు చేసి ఆ సమయానికి రుణసదుపాయం అందించేలా ప్రణాళిక తయారుచేయటం జరుగుతుందన్నారు. ప్రతి మహిళ రుణ వినియోగం పూర్తి స్థాయిలోసక్రమంగా అవలంబించేలా చేయటం జరుగుతుందన్నారు. 2025-26 సంవత్సరానికి నమోదు ప్రక్రియ ఆధారంగా వార్షిక రుణప్రణాళిక తయారుచేసి ప్రభుత్వానికి అందజేయనున్నట్లు ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు. సమాచార సేకరణలో తప్పుడు సమాచారం కాని నిర్లక్ష్య పూరిత సమాచార సేకరణ గాని చేయకుండా సభ్యులు కోరుకుంటున్న విధంగా జీవనోపాధి, కుటుంబ అవసరాలు నమోదు చేయాలన్నారు.అందరూ వి ఓ ఏ,సి సి లు, ఏ పి యం లు, ఏ సి లు అందరు నమోదు ప్రక్రియ పూర్తియేంత వరకు, సరియైన సమాచారం రావటానికి అందరు గ్రామాలలో వుంటూ ప్రతక్ష పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

## ఐ కాన్ స్టార్ అల్లు అర్జున్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎం ఎన్ రెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 8):ఐ కాన్ స్టార్,స్టైలిష్ స్టార్,జాతీయ ఉత్తమ నటుడు అవార్డు గ్రహీత అల్లు అర్జున్  పుట్టినరోజు సందర్భంగా హైదరాబాదులోని ఆయన నివాసంలో సినీ నటుడు,మాజీ డి ఆర్ యు సి సి మెంబర్ ఎమ్.ఎన్ రెడ్డి  (ముమ్ముడి.నరసింహ రెడ్డి) అల్లు అర్జున్ ను మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువా తో ఘనంగా సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎం.ఎన్.రెడ్డి అల్లు అర్జున్ తో మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని తెలిపారు.తన నటనతో ప్రేక్షకులను అలరిస్తున్న అల్లు అర్జున్ భవిష్యత్తులో నెంబర్ వన్ స్టార్ గా ఎదగాలని ఆకాంక్షించారు.తెలుగు చలనచిత్రానికి ముఖ చిత్రంలా రూపుదిద్దు కోవాలని అన్నారు.అల్లు అర్జున్ ను కలిసిన వారిలో రాఘవరెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఎర్రగొల్ల రాజు,అల్లు అర్జున్ అభిమానులు పాల్గొన్నారు.



## 7 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఏప్రిల్8): మండలం గుండంచర్ల  శివారు ప్రాంతంలోని  పేకాట శిబిరంపై పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ దాడిలో 7 మంది పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 69,120 రూపాయలు, రెండు బైకులను  పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే   only soft copy

## నెమలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ముత్తుముల



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఏప్రిల్ 8):రాచర్ల మండలంలోని నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మంగళవారం ఉదయం అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ప్రభుత్వ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక, మండల నాయకులతో సమావేశమై బ్రహ్మోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కౌన్సిలర్ కుమార్తె జన్మదిన వేడుకలు




అగ్ని న్యూస్,గిద్దలూరు (ఏప్రిల్ 8):శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో పట్టణ 2 వ వార్డు కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్ కుమార్తె చిన్నారి ఊహ శ్రీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి చిన్నారికి తినిపించి శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమం 11వ వార్డు కౌన్సిలర్ లోక్కు రమేష్ ,వీఆర్వో రంగయ్య, దుత్త బాల ఈశ్వరయ్య పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలు కొనుగోలు సమయంలో రైతులు జాగ్రత్తలు పాటించాలి



– ఎఓ వై.విజయ భాస్కర్ రెడ్డి

అగ్ని న్యూస్,గిద్దలూరు (ఏప్రిల్ 8): ప్రస్తుతం చిక్కుడు పంట సాగు చేయడానికి రైతులందరూ సన్నద్ధమవుతున్నారు కాబట్టి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని గిద్దలూరు మండల వ్యవసాయాధికారి యేరువ విజయ భాస్కర్ రెడ్డి రైతులకు పలు సూచనలు జారీ చేసారు.లైసెన్సు పొందిన డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలనీ, కొనుగోలు సమయంలో రైతులు విక్రయదారుని వద్ద బిల్లులు తప్పనిసరిగా పొందాలని తెలియజేసారు. ఒకవేళ మొలక శాతం తక్కువగా వచ్చినప్పుడు గానీ, పూత దశలో పూత రాకపోయినా, కాయలు సరిగా రాకపోయినా సంబంధిత డీలర్(విక్రయదారుడు) మీద చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందనీ కావున రైతులు తప్పనిసరిగా లైసెన్సు పొందిన డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి తగిన రసీదు పొందాలని, ఎక్కడైనా రసీదులు ఇవ్వని ఎడల తన దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## రైల్వే లైన్ భూములను జాయింట్ కలెక్టర్ పరిశీలన



అగ్ని న్యూస్,పొదిలి(ఏప్రిల్ 8): హై కోర్టు ఆదేశాల అనుసారం మంగళవారం జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే లైన్లో భాగంగా పొదిలి మండలం, పొదిలి గ్రామములో వెళ్తున్న సర్వే నెం: 1059-2ఏ ,1067-2ఎఫ్2, 1067-3 లోగల భూమిని పరిశీలించటం జరిగినది. ఈ తనిఖీ లో కనిగిరి రెవిన్యూ డివిజన్ అధికారి పొదిలి మండల తహసీల్దార్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## ఎస్ఎల్ డిపి శిక్షణ కార్యక్రమ ఫీడ్ బ్యాక్



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్8): సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకుల వారి ఆదేశాల మేరకు మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రం నందు జిల్లా డైట్ నుండి సామ సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రాథమిక,ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. ఒంగోలులో నిర్వహించిన ఎస్ఎల్ డిపి శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన శిక్షణ పూర్తి చేసిన ప్రధానోపాధ్యాయుల నుంచి శిక్షణకు సంబంధించిన ఫీడ్బ్యాక్ ను ప్రశ్నావళి ద్వారా సేకరించారు. ఈ సమావేశానికి ఎంఈఓ 1 రాందాస్ నాయక్, ఎంఈఓ 2 కే శార్వాణి, మార్కాపురం మండలంలోని అందరూ ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు.

## భవిత కేంద్రాలు దివ్యాంగ విద్యార్థులకు వరం



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్8): భవిత కేంద్రాలు దివ్యాంగ విద్యార్థులకు వరం లాంటివని ఎంఈవో పి ఆంజనేయులు అన్నారు. యర్రగొండపాలెం పట్టణంలోని భవిత కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు.విద్యార్థులకు అందిస్తున్న ఫిజియో థెరపి సేవలను ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ అంకారావును అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ భవిత కేంద్రము ద్వారా ఈ విద్యా సంవత్సరానికి పది మంది విద్యార్థులకు హెూమ్ బేస్డ్ అలవెన్స్,19 మందికి బాలికలకు సైఫండ్,19 మందికి రవాణ భత్యం, 13 మందికి ఎస్కార్ట్ అలవెన్స్ మంజూరైందన్నారు.ఈ నిధులను దివ్యాంగ విద్యార్థుల తల్లి అకౌంట్లో జమ చేసినట్లు తెలిపారు. త్వరలో నలుగురికి వీల్ చైర్లు,నలుగురికి ఎన్నూర్ కిట్లు ఒకరికి వినికిడి యంత్రం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సురేష్, చెన్నకేశవులు, ప్రత్యేక ఉపాధ్యాయులు సాధిక్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యువ పారిశ్రామికవేత్తల టీ హబ్ సందర్శించిన ఎమ్మెల్యే ఏలూరి




(అగ్ని ప్రతినిధి, హైదరాబాద్)

దేశంలోనే అతిపెద్ద స్టార్టప్ ఇంక్యుబేటర్ టీ హబ్, యువ పారిశ్రామికవేత్తల అడ్డాగా ఉందని ఏలూరి సాంబశివ రావు పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాదులోని అత్యున్నత ప్రమాణాలతో, అధునాతన సౌకర్యాలతో ఉన్న టీ హబ్ ను ఆయన సందర్శించారు. దేశంలోనే అతిపెద్ద స్టార్టప్లను ప్రోత్సహించేందుకు టీ హబ్ వేదికగా నిలిచిందన్నారు. యువ పారిశ్రామిక రాముతో కలిసి ఎమ్మెల్యే ఏలూరి టీ హబ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టార్టప్ కార్యకలాపాలపై యువ పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులతో చర్చించారు. టెక్నాలజీ స్టార్టప్ ఇంక్యుబేటర్గా ఉన్న టీ హబ్ సరికొత్త టెక్నాలజీలను స్టార్టప్లకు ఉపయోగపడుతుందన్నారు. నూతన స్టార్టప్లకు టీ హబ్ ఒక వేదికగా నిలుస్తుందన్నారు.

## చట్టాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం




అగ్ని న్యూస్,పెద్దారవీడు (ఏప్రిల్ 8): పెద్దారవీడు మండల ప్రజలకు సైబర్ నేరాలపై మరియు ట్రాఫిక్ రూల్స్ పై హెల్మెట్ పెట్టుకోవడం వల్ల ఉపయోగాలు,అలాగే అసాంఘిక కార్యక్రమాలపై, క్రైమ్ లకు సంబంధించిన సమాచారం పై, మహిళలపై జరుగుతున్న దాడులపై, పెద్దారవీడు ఎస్సై అనిల్ అవగాహన కల్పించారు. గత కొంత కాలంగా సైబర్ క్రైమ్ వాళ్లలో పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో పోలీసులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పెద్దారవీడు ఎస్సై అనిల్ తెలియజేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఏపీలో 80 వేల కోట్లతో రిఫైనరీ




**- కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి**

(అగ్ని ప్రతినిధి, న్యూఢిల్లీ)

పెట్రోలియం రంగంలో అనేక రాష్ట్రాల్లో పెట్టుబడులు వస్తున్నాయనీ.. అవకాశాలువినియోగించుకోవడంలో ఆంధ్రప్రదేశ్, గుజరాత్, ఒడిశా రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి అన్నారు ఏపీలో రూ.80 వేల కోట్లతో రిఫైనరీ రాబోతోందని వెల్లడించారు. గతంలో 27 దేశాల నుంచి ముడి చమురు దిగుమతి చేసుకునే వాళ్లమని, ఇప్పుడు 40 దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం అని అన్నారు.ముడి చమురు ధరలు తగ్గినప్పుడు కొనుగోలు చేసి.. ఎక్కువ నిల్వ చేస్తామని చెప్పారు. ప్రస్తుతం ఒక్కో బ్యారల్ ముడి చమురు 60 డాలర్ల వరకు ఉంది అని కేంద్ర మంత్రి తెలిపారు.

# మంత్రి గొట్టిపాటి ని కలిసిన ఎమ్మెల్యే డా.చదలవాడ



(అగ్ని ప్రతినిధి, విజయవాడ)

నర్సరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద బాబు, విద్యుత్ శాఖ మంత్రి పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ ను తాడేపల్లిలో వారి క్యాంపు కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి మరియు పలు సమస్యలపై చర్చించారు. సమస్యల పై వినతి పత్రాలను అందించారు. సమస్యలు త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే, మంత్రిని కోరారు. వారితో టీడీపీ సీనియర్ నాయకులు పులిమి రామిరెడ్డి, పోత్తూరి ప్రసాద్ తదితరులున్నారు.



## ఏపీలో అణు జలాంతర్గామి స్థావరం




(అగ్ని ప్రతినిధి, విశాఖపట్నం)

ఏపీలో సముద్ర రక్షణ సామర్థ్యాన్ని పెంచుకునే దిశగా మరో కీలక ముందడుగు పడనుంది. తూర్పు తీరంలో రక్షణ అవసరాల కోసం నిర్మిస్తున్న నేవీ ప్రత్యామ్నాయ స్థావరం ఐఎన్ఎస్ వర్ష ను 2026లో ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. విశాఖపట్నానికి 50 కి.మీ. దూరాన అనకాపల్లి జిల్లాలోని రాంబిల్లిలో సముద్ర తీరాన్ని ఆనుకొని దీన్ని నిర్మిస్తున్నారు. హిందూ సముద్ర ప్రాంతంలో చైనా చర్యలపై నిఘా కు ఈ స్థావరం ఉపయోగపడుతుంది.

## ఏసీబీకి చిక్కిన చంద్రగిరి పంచాయతీ ఈవో ఇంటిపై మళ్లీ ఏసీబీ దాడులు





(అగ్ని ప్రతినిధి,తిరుపతి)

తిరుపతి రూరల్ మండలం పేరూరు జర్నలిస్టు కాలనీలో ఏసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. ఏక దంత అపార్ట్మెంట్ లో చంద్రగిరి పంచాయతీ ఈవో మహేశ్వరయ్య అక్రమ ఆస్తుల పై సోదాలు నిర్వహించారు. గతంలో మహేశ్వరయ్య లంచం తీసుకుంటూ ఏసిబి ట్రాప్‌కు చిక్కారు . లంచం కేసులో సస్పెండ్ అయిన ఈఓ మహేశ్వరయ్య పై మళ్లీ అక్రమ ఆస్తుల కేసులో ఏసీబీ రైడ్స్ చేయడం సంచలనం సృష్టించింది. ఆయన ఉంటున్న అపార్ట్మెంట్ లో పొద్దు పోయే వరకు సోదాలు కొనసాగుతున్నాయి. మార్కెట్ విలువ ప్రకారం రూ. 30 కోట్లు అక్రమ ఆస్తుల కూడబెట్టినట్లు అంచనా వేస్తున్నారు.






# ఛార్లెట్‌లో ఘనంగా టిడిపి ఎమ్మెల్యేల మీట్ అంట్ గ్రీట్

(అగ్ని ప్రతినిధి, విజయవాడ)

ఛార్లెట్ లో  ఎన్నారై టీడిపి నాయకులు,తెలుగు దేశం పార్టీ మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ తో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలోనే పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కూడా నిర్వహించారు. వర్కింగ్ డే అయినప్పటికీ దాదాపు రెండు వందల మంది ఛార్లెట్ ఎన్నారైలు  పాల్గొన్నారు. చార్లెట్ లోని వెడ్డింగ్టన్ రోడ్డులో ఉన్న బావార్చి ఇండియన్ గ్రిల్ రెస్టారెంట్ లో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కందుల నారాయణ రెడ్డి, కూన రవికుమార్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీని అప్పటి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఎన్టీరామారావు స్థాపించారని, సినిమా నటుడి పార్టీ అన్నవారే చివరకు ఈ పార్టీలో చేరి అధికారాన్ని అందుకున్నారని చెప్పారు. అమెరికాలో ఇన్ని లక్షలమంది తెలుగువాళ్ళు ఐటీ రంగంలో ముందున్నారంటే అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే కారణమని చెప్పారు. ఆయన విజనరీ ఏ రాజకీయవేత్తకి లేదని ఆయన తన ప్రసంగంలో ప్రశంసించారు.ఆంధ్రప్రదేశ్‌లో మళ్ళీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని మళ్లీ ప్రగతిపథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, ఆయనకు ఎన్నారైలు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో పార్టీని గెలిపించేందుకు ముందుకు వచ్చినట్లే రాష్ట్రాన్ని మళ్లీ ప్రగతి బాటలో పయనిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతి కోసం పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. చంద్రబాబు చేస్తున్న పనులకు, పథకాలను మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఛార్లెట్ ఎన్నారై టీడీపీ స్థానిక నాయకులు నాగ పంచుమర్తి, ఠాగూర్ మల్లినేని, రమేష్ ముకుళ్ళ, సతీష్ నాగభైరవ, రాజేష్ వెలమల మరియు ఇతర ఎన్నారై టీడీపీ కార్యవర్గ సభ్యులు సమన్వయం పరిచారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై టీడిపితో పాటు, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చివరన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# వాలంటీర్లను కొనసాగిస్తాం



– డిప్యూటీ సీఎం పవన్

(అగ్ని ప్రతినిధి, విశాఖపట్నం)

వాలంటీర్ వ్యవస్థపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం అల్లూరి జిల్లా డుంబ్రిగూడ మండలం కురిడి గ్రామంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల హామీల్లో వాలంటీర్లను కొనసాగిస్తామని చెప్పాం.కానీ వాలంటీర్లు ప్రభుత్వ ఉద్యోగులు అన్నట్లు ఎలాంటి జీవో లేదు. ప్రభుత్వానికి సంబంధం లేకుండా పని చేశారు. అసలు వాలంటీర్‌వ్యవస్థ ఉన్నట్లు అధికారికంగా దాఖలాలు లేవు.గత ప్రభుత్వం వాలంటీర్లను మభ్యపెట్టింది.' అని అన్నారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)